జనసేన అధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు/శంఖవరం: శంఖవరం మండలం కత్తిపూడిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి) ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన పార్టీకి ఎనలేని కృషి చేస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన వీర మహిళా మణులకు ఉమ్మడి తూగోజిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, జనసేన వీరమహిళలు దలే జ్యోతి, ఉమ్మిడి వెంకటలక్ష్మి, అడపా చందనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్, కత్తిపూడి జనసేన నాయకులు సత్తి వీర్రాజు, చిన బాబి, ప్రత్తిపాడు జనసేన నాయకులు లాజర్, అమరాది శివ, ఆసిన బాలాజీ, అడపా తమ్మయ దాసు, కోలా నాగ్, నిర్జ నాగ్, షేక్ సలీమ్, మధు, త్రినాద్ తదితరులు జనసైనికులు పాల్గొన్నారు.

కాండ్రేగుల భాగ్యవతి ఆశయాలు సాధిద్దాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు

విశాలాంధ్ర-ముమ్మిడివరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేయాలని అప్పుడే స్త్రీ పురుషుల సమానత్వం వస్తుందని ఉత్పత్తి సంబంధాల్లో భాగస్వాములు అవుతారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు. బుధవారం స్థానిక ముమ్మిడివరం మండలం మట్టడిపాలెంలో కాండ్రేగుల భాగ్యవతమ్మ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ భాగ్యవతమ్మ మహిళా సమాఖ్య వ్యవసాయ కార్మిక సంఘం చాలా చురుగ్గా పనిచేశారని నిరంతరం మహిళా పోరాటాలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను మహిళా లోకం గుర్తించుకుంటుందని ఆయన అన్నారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు. నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష అసమానతలు హింసపై పోరాటాలు చేయాలన్నారు. పరిశ్రమల్లో మహిళల పరిస్థితి దీనంగా ఉందని ఉద్యోగ భద్రత కనీస వేతనాలు లేవని వాటిపై పని చేయాలని పోరాటం చేయాలని మధు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి శీలం వెంకటేష్, మహిళా నాయకురాలు విజయ, అరుణ, సీతరతనం పార్టీ నాయకులూ విజయ కుమార్ మనోహర్, రాంబాబు పాల్గొన్నారు.

మహిళ సాధికారతే నిజమైన అభివృద్ధి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-నిడదవోలు: మహిళ సాధికారతే నిజమైన అభివృద్ధి అని, అందులో భాగం కల్పించినప్పుడే కుంటుంబమైనా, దేశమైనా సంపూర్ణాభివృద్ధి చెందుతుందని తాడిమళ్ళ గ్రామ సర్పంచ్ బయ్యే రాధారాణి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా వార్డు మెంబర్లను ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీ కార్య దర్శి టీ. గోపాలకృష్ణ, సంయుక్త సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ నిడదవోలు, వనిత వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా జూనియర్ మహిళా కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కెప్టెన్ డి రుద్ర,ఉమెన్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సరిత దేవి, డాక్టర్ కొల్లిస్వాతి వేములపల్లి దంత వైద్యశాల డాక్టర్ వేములపల్లి కవితలను ఘనంగా సన్మానించారు. వనిత వాకర్స్ అధ్యక్షురాలు అమరా శ్రీలక్ష్మి, సెక్రటరీ చంద్రకళ, సానేపు గంగకుమారి, చిలకల లక్ష్మి, రేష్మ, వాకర్స్ టు జీరో వన్ గవర్నర్ శనగన కృష్ణమూర్తి, పచ్చి పులుసు సుబ్రమణ్యం, సానేపు వెంకటసుబ్బారావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రాజారామ్మోహన్‌రాయ్ పాల్గొన్నారు.

దేవరపల్లి: సమాజంలో మహిళ పాత్ర మహోన్నతమైనదిని మహిళలను గౌరవించడం మన బాధ్యత అని దేవరపల్లి మండలం విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పప్పు వెంకట రామారావు తెలిపారు. దేవరపల్లి విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. వి శేషమణి, అచంట రామలక్ష్మిలను సత్కరించారు. వెలిచెర్ల సత్యనారాయణ మూర్తి ఈడుపుగంటి నాగేశ్వరరావు షేక్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

కొవ్వూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోని 175 నియోజకవర్గంలో వీడియో కాన్ఫిరెన్సు కార్యక్రమంలో భాగంగా బుధవారం కొవ్వూరు నియోజకవర్గంలో మహిళతో జూమ్ ద్వారా మాట్లాడారు. కొవ్వూరు పార్టీ ఆఫీస్‌లో కొవ్వూరు నియోజకవర్గం మహిళలతో "కేక్ కటింగ్" చేయడం జరిగింది. నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంఠమణి రామకృష్ణ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని,సూర్యదేవర రంజిత్,పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ,కొవ్వూరు మాజీ జడ్పీటీసీ గారపటి శ్రీదేవి,తాళ్లపూడి మాజీ జడ్పీటీసీ కైగల మంగాభవని,పట్టణ మహిళ కౌన్సిలర్లు, నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మహిళ నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ,ఐటీడీపి ఇంఛార్జి గెల్లా సురేష్ పాల్గొన్నారు.

గోకవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం గోకవరంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వనజా కుమారి, డిప్యూటీ తహసీల్దార్ దివ్యభారతి, మహిళా పోలీసులు హాజయ్యారు. మండలానికి చెందిన పలువురు అధికారులు. సంఘ సభ్యులు.మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చాగల్లు: మండల కేంద్రం చాగల్లు మండల మహిళ సమాఖ్య కార్యాల యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలం లోని విలేజ్ ఆర్గనైజర్లు, అసిస్టెంట్లతో మండల సమాఖ్య కార్యాలయము నుంచి చాగల్లులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీఎంఎన్ మంగాయమ్మ, మండల సమాఖ్య ప్రతినిధి చదలవాడ మరియమ్మ, కోశాధికారి డొక్కు లక్ష్మి పార్వతీ, ఉపాధ్యాయురాలు ఎం. జయశ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

రావులపాలెం: మహిళలు స్వతంత్రంగా, ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే సమాజం వృద్ధి చెందుతుందని, అందుకు మహిళల ఆలోచన ధోరణిలో మార్పు రావాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల పరిధిలో మహిళలను ఉద్దేశించి ఆయన టెలి లైవ్ ద్వారా మాట్లాడారు. కొత్తపేట నియోజకవర్గ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దుగ్గిరాల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలు బడుగు సుబ్బాయమ్మ, శ్రీఘాకోళ్ళపు భార్గవిలను కొత్తపేట నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, దుశ్శలువాలతో ఘనంగా సత్కరించారు.

సీతానగరం: సమాజ అభివృద్ధిలో మహిళ పాత్ర చాలా కీలకం అని సీపీఐ (ఎంఎల్) పార్టీ తూర్పుగోదావరి జిల్లా కమిటీ మెంబర్, రాజానగరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి అన్నారు. సీపీఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పలివెల వీరబాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

పిఠాపురం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వర్మ సతీమణి లక్ష్మీదేవి వర్మ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పంపనబోయిన అన్నపూర్ణ, దుర్గాడ విజయ లక్ష్మి, ముత్యాల దివ్య, పీతల అమ్మోజి, మాతా మాధవి, నల్లా రవణమ్మ, బోడపాటి పద్మ, కూసి ఉమాదేవి, మూగు సత్యవతి, అడ్డూరి నర్మదా, జిగటాల వెంకటలక్ష్మి, రాయుడు సత్యవేని, ఉప్పు రమ్య దేవి శ్రీ, బంగారు ద్వారక, అందుగుల సింహాచలం, సుర్నీడి లక్ష్మి, దోడపాటి ప్రమీల, ఎరిపల్లి సుజాత, రాజమణి, సామినీడి ధనలక్ష్మి, గాయత్రీ, చింతాకుల వీరలక్ష్మి, మహిళా కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కాకినాడ జిల్లా, కాకినాడ కమిటీ వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల 14వ సర్కిల్ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గంపలోవరత్నం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కోశాధికారి కామిరెడ్డి బోడకొండ హాజరయ్యారు. అనంతరం కేకును కట్ చేస్తూ అందరికీ పంపిణీ చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, మేస్త్రి దుర్గా శ్రీ, రేజాగులమంగా, అప్పయ్యమ్మ, కుమారి, శాంతి, మేఘన, సుజనా తదితరులు పాల్గొన్నారు.

మండపేట: మండపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైశ్యా లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్, అమ్మ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న నాళం చిన భీమయ్య అన్నసత్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలు వానరాశి శ్రీదేవి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమిడిశెట్టి నాగభూషణంల నిర్వహణలో ఏర్పాటైన రక్తదాన శిబిరంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కాళ్లకూరి గొల్లబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ పాల్గొని రక్తదాతలను అభినందించారు.

కాకినాడ: స్థానిక సాంబమూర్తినగర్‌లో ఆదిత్య మహిళ కళాశాలలో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ధాత్రి ఫౌండేషన్‌తో తల్లిపాల నిధి అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్టు ప్రిన్సిపల్ కె కరుణ తెలిపారు. ఆదిత్య డిగ్రీ పిజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ బిఇఎల్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి నాగశ్రీకాంత్ కళాశాల ఎన్ఎస్ ఎస్ కార్యనిర్వహధికారులు ఎన్ హేమశ్రీ, పి సురేఖ, కె వంశీ, పి సాయికుమార్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

అమలాపురం: మహిళా సాధికారితకి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా టీడీపీ మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయ లక్ష్మి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మాజీ జడ్పిటిసి అధికారి జయ వెంకట లక్ష్మి, వేగిరాజు సత్య ప్రవీణ, టిడిపి నాయకులు దెందుకూరి సత్తిబాబు రాజు, వేగిరాజు, వెంకటరాజు, బడుగు సత్యనారాయణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం కృష్ణుని గుడి వద్ద రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు లొండా రత్నకుమారి బాబు రిలయన్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బి నాగేశ్వరరావు, ప్రత్తిపాడు మహిళా సమైక్య ఏపిఎం వై వెంకటరావు, ప్రకృతి వ్యవసాయం ఎస్‌బిఏ మల్లీశ్వరి, ఎంటి రామలక్ష్మి హాజరయ్యారు. స్థానిక గ్రామ నాయకులు దేవర రాధాకృష్ణ, సీసీ శ్రీను, రిలయన్స్ ఫౌండేషన్ రమేశ్, జెడ్ బిఎస్‌ఎఫ్ సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది, యానిమేటర్లు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసిన అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ వారు సమకూర్చిన బహుమతులు హాజరైన మహిళలకు అందజేశారు. అలాగే ధర్మవరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సచివాలయ మహిళ పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ కిషోర్ బాబు, ఎస్సై పవన్ కుమార్ హాజరయ్యారు.

గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం వివిధ దేశాల రాష్ట్రాల విద్యార్థులతో విభిన్న మతాలు సంస్కృతి భాషల సమాహారంగా విజ్ఞాన కేంద్రం ఆదిత్య క్యాంపస్‌లో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ రంగుల పండుగ హెూలీ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా నల్లిమిల్లి సతీష్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో పాటు హాస్టల్ ఇంచార్జ్‌లు పి ప్రసాదరావు, సరిత తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అరబిందో సాయం

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ జిల్లా.పెరుమాళ్ళపురం గ్రామ పంచాయతీ పరిధిలోని అవల్దారుపాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్ళు దగ్ధమై, కట్టుబట్టలతో బయటపడిన కుటుంబాలకు కాకినాడ సెజ్ అధికారులు సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి సుమారు మూడు వేల రూపాయల విలువచేసే బియ్యం, వంట నూనెలు, పప్పులు, రవ్వలు, చోడి పిండి, చింత పండు మొదలగు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ద్వారా మరో ఐదు వేల రూపాయలు విలువచేసే వంట సామాగ్రి, బట్టలు, దోమల బ్యాట్‌ను బాధితులకు సమకూర్చారు. గ్రామ ఉప సర్పంచ్ పెరుమాళ్ళ లోవరాజు, పెద్దలు గంగిరి అడవయ్య చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు వస్తువుల్ని అందచేయడం జరిగింది. కే సెజ్ యాజమాన్యం సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

కోనసీమ అల్లర్ల కేసులు ఎత్తివేయటం అన్యాయం

విశాలాంధ్ర-అమలాపురం: దళితుల తీవ్రమైన పోరాటాల వల్ల ప్రభుత్వం కోనసీమకు డా బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేసిందని. కోనసీమకు అంబేడ్కర్ పేరును పెట్టడం వల్ల అల్లర్లు చేశారు కొన్ని అల్లరి మూకలు. వాటిలో భాగంగా ఎస్పితో సహా పోలీసులపైన మరియు అంబేడ్కర్ విగ్రహం పైన రాళ్లదాడి చేసి, దళిత మంత్రి విశ్వరూప్ ఇంటిని, శాశనసభ్యులు పొన్నాడ సతీష్ ఇంటిని, ప్రభుత్వ వాహనాలను తగులబెట్టారు. ఆ అల్లరి మూకలపై కేసులు నమోదు చేశారు. కానీ ప్రభుత్వం ఇప్పుడు ఆ పనులు3 చేసిన వారిని అమాయకులు అని పేర్కొంటూ, వాళ్లపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ప్రకటన ఇచ్చి, అశాంఘిక శక్తులు చేసిన వాటిని ప్రోత్సహించి, అంబేడ్కర్‌ని అవమానించిన వాళ్ళను ప్రోత్సహించి ప్రభుత్వం సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తుంది. రక్షకభటులనే రాళ్లతో కొట్టిన వాళ్ళను, అంబేడ్కర్ నే అవమానించిన వాళ్ళను, కుల కుమ్ములాటలకు కారకులైనవాళ్లను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం చాలా దారుణమని, కేసులు ఉపసంహరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని అమలాపురంలో బుద్ధవిహార్‌లో జరిగిన దళిత నాయకుల సమావేశం డిమాండ్ చేసింది. కేసుల ఉపసంహరణ రాజ్యాంగ విరుద్ధమని, ఇది బాబా సాహెబ్‌ని అవమానించడమేనని సమావేశం పేర్కొంది. లేనియెడల ప్రభుత్వం చేస్తున్న సమాజ వ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కేసుల ఉపసంహరణ విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతామని సమావేశం తీర్మానించింది. బొంతు రమణ, గిడ్ల వెంకటేశ్వరరావు, గెల్లా రాజేంద్ర, ఇవివి సత్యనారాయణ, కోట హనుమంతరావు, కాట్రూ వసంత్, విప్పర్తి రమణ, శెట్టిబత్తుల తులసీరావు, ముత్తాబత్తుల రమణ, కాట్రూ కృష్ణ, నాగవరపు అన్నవరం, డేవిడ్ అంబేడ్కర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సంజీవనిగా ఉల్లి కాషాయం

విశాలాంధ్ర-ఏలేశ్వరం : వ్యవసాయంలో పురుగులు, తెగుళ్ల నివారణకు ఉల్లి కాషాయం సంజీవంగా పనిచేస్తుందని ప్రకృతి వ్యవసాయం శిక్షణ ఉపాధ్యాయుడు మజ్జి నాగేశ్వంరావు పేర్కొన్నారు. మండలంలోని అప్పన పాలెం గ్రామంలో 500 లీటర్ల ఉల్లి కాషాయం నాగేశ్వరావు ఆధ్వర్యంలో తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల అప్పనపాలెం కౌన్సిలర్ దేగల వెంకట రమణ, జూనియర్ సిఆర్‌పి ముదర యేసు బాబు సన్నాపు సత్యవేణి, కొండేటి రాజారత్నం, బుగతా అరుణ, సీనియర్ సిఆర్పి గౌరీ, సిబ్బంది నాగ లక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరు రైతులు హాజరయ్యారు.

23 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-ఆలమూరు: తూర్పు గోదావరి జిల్లా ఉంద్రాజవరం నుంచి కాకినాడ వైపు రేషన్ బియ్యం లోడుతో వెళుతున్న పది చక్రాల లారీని అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ - కాకినాడ ఆర్ అండ్ బి రోడ్డులో ఎస్ మలుపు వద్ద ప్రత్యేక నిఘ అధికారులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. ఏంఎస్ఓ టి సుబ్బరాజు ఆ బియ్యాన్ని పరీక్షించిన తరువాత రేషన్ బియ్యంగా నిర్ధారించారు. జిల్లా ఎస్పీ సీహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖకు అప్పగించారు. అనంతరం తూకం వేసిన బియ్యాన్ని మండపేట గోదాముకు తరలించారు. ఆ లారీలో సుమారు రూ.40 లక్షల విలువైన దాదాపు 23 టన్నుల రేషన్ బియ్యం ఉండవచ్చునని అధికారులు నిర్ధారించారు. బియ్యాన్ని తరలిస్తున్న లారీని ఆలమూరు పోలీసులు సీజ్ చేసి డ్రైవర్ బత్తుల ధనరాజును అరెస్ట్ చేసి ఎస్ఐ ఎస్ శివ ప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ బియ్యం రవాణా సూత్రదారులపై ఆరా తీస్తున్నారు. మండలంలో రెండు రోజుల వ్యవధిలో రెండు వాహనాలను సీజ్ చేసి సుమారు 30 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారుల పనితీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-అంబాజీపేట: రహదారులు అభివృద్ధిలో భాగంగా అంబాజీపేట నుండి బోడసుకుర్రు రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డుకు విస్తరణకు విద్యుత్ స్తంభాలు కొత్తగా వేశారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయడంలో గోతులు లోతుగా తీయకుండా పాతడంతో స్తంభాలు ఒరిగిపోయి, విద్యుత్ తీగలు కొబ్బరి చెట్టుకు తగులుకున్నాయి. సాకుర్రు గున్నేపల్లి, తొండవరం రహదారిలో ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కొబ్బరి తోటల చెంతనే విద్యుత్ స్తంభాలు పాతడంతో రైతులు కొబ్బరి తోటలకు నీరు పెట్టడంతో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని గ్రామస్తులు భయపడు తున్నారు. అధికారులు విద్యుత్ స్తంభాలను లోతుగా తీసి కాంక్రీటుతో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఆహ్వానం

విశాలాంధ్ర-కరప: కరప మండలం కరప గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చదువుకొనుటకు ఐదవ తరగతి ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానించడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కెవి రామకృష్ణారావు తెలుపారు. బీసీ కేటగిరీ విద్యార్థులు 2012, 2014 మధ్య జన్మించి ఉండాలని ఎస్సీ కేటగిరి విద్యార్థులు 2010, 2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఈ ప్రవేశాలు 2022-23 సంవత్సరానికి దరఖాస్తులు చేసుకోవచ్చని రామకృష్ణారావు తెలిపారు. పూర్తి వివరాలకు కరప గురుకుల పాఠశాల నందు పనిచేయు సమయాలలో సంప్రదించవచ్చునన్నారు.

మహిళా శక్తి చాటిన డాక్టర్ శశికళ

విశాలాంధ్ర-సీతానగరం: మహిళా శక్తి సమాజానికి చాటి చెప్పిన డాక్టర్ శశికళ అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలో రఘుదేవపురం గ్రామంలో రామ నర్సింగ్ హెూమ్ పేరుతో సుమారు 35 సవంత్సరాలుగా ప్రముఖ గైనకాలజిస్టుగా డాక్టర్ శశికళ ప్రజలకు అతి తక్కువ ఫీజులతో పేద ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా ఎటిపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్ శశికళను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఘనంగా శాలువా కప్పి, పుష్ప గుత్యం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, మండలం నుండి సత్యం రమేష్ బాబు, సుధాకర్, రాజు, ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-కాకినాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక మెహరనగర్‌లోని మానవీయ ఓల్డేజ్ హోమ్‌కు నిత్యావసర వస్తువులు, వంట పాత్రలు బహూకరించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కాకి నాడ యూనిట్ వైస్ చైర్మన్ పి అరుణ ముఖ్యఅతిథిగా విచ్చేసి వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు, వంట పాత్రలు పంపిణీ చేశారు. అరుణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాన వీయ ఓల్డేజ్ హెూమ్‌లోని వృద్ధుల కోసం నిత్యావసరాలు, వంట సామాగ్రి పంపిణీ చేశామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు జి శ్రీధర్, యు రాంబాబు, లక్ష్మి, సూర్య, మానవీయ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కాకినాడ

S.O.P.NO: 1/2023

బిట్వీన్ :

నాయని వెంకటరామకృష్ణ - వాది

మరియు

1. ది భారతీయ స్టేట్‌బ్యాంక్ Rep by its ది బ్రాంచ్ మేనేజర్ పిఠాపురం

2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రా బ్యాంక్), Rep by its ది బ్రాంచ్ మేనేజర్ పిఠాపురం

- ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్‌లో పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్‌నులో నాయని సత్యనారాయణ గారు మరియు అతని భార్య నాయని మాలతి గార్లు ఇరువురి తరపున వారసత్వ సర్టిఫికెట్స్‌కు బ్యాంక్‌లో సంబంధించిన సొమ్ములు నిమిత్తం హక్కు కోరుచున్నారు. ఈ విషయంలో ఎవరికైనను ఎట్టి అభ్యంతరాలు ఆక్షేపణలను ఉన్న యెడల **దీ.13-3-2023 తేదీన ఉదయం 10.30 గం॥లకు** కోర్టు ముందు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకోవలెను ఎట్టి ఆక్షేపణలు లేనట్లుగా భావించి తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం)

వేమన అశోక్‌కుమార్,
నక్కా శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, కాకినాడ
సెల్ : 9553727777

మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-చాట్రాయి: అంబేద్కర్ కలల కన్న సమాజాన్ని నిర్మించాలంటే గిరిజనులంతా చదువుకోవాలని కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని రాజ్యాంగంలో మీకోసం రచించబడిన అనేక అంశాలను ఇంకా మీరు సద్వినియోగంచేసుకోవడం లేదని టీడీపీ నూజివీడు నియోజకవర్గ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ గుర్తుచేశారు. చాట్రాయి మండలం పోతనపల్లిలో గ్రామ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా హెరాళీ ,అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని పర్వతనేని గంగాధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. గిరిజన మహిళలు వందలాది మంది హాజరయ్యారు. టిడిపి చాట్రాయి మండల అధ్యక్షులు మరిడిచిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన మహిళలకు సాంప్రదాయ బద్ధంగా పసుపు కుంకుమతో చీరలు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ రామచంద్ర రావు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, అత్తులూరి శ్రీనివాస్, వెల్దినాగేశ్వరరావు, వెల్దిరాజారావు, పోతనపల్లి మాజీసర్పంచ్, సీనియర్ నాయకురాలు మందలపు జయప్రద, రైతు మహిళా జిల్లా కార్యదర్శి మాదాసు చంద్రకళ, ఊట్ల ధనలక్ష్మి పోతనపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం: మహిళా సాధికారత వల్ల దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పియువిఎస్ మనేంద్రరావు సూచన మేరకు వైస్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా సాధికారికతా విభాగం కో-ఆర్డినేటర్, చరిత్ర ఉపన్యాసకురాలు పరిమి శ్రీలక్ష్మి , అధ్యాపకులు భాగ్యలక్ష్మి, శ్రీను,రవి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడూరు: మండలంలోని కవిటంలో పరకాల ట్రస్టు, మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం వ్యవస్థాపకురాలు గోపరాజు సీతాదేవి సంస్మరణార్థం స్థానిక మహిళా సంఘము భవనంలో గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు, పౌష్టికాహారం, బెడ్ షీట్ కిట్ లను అందజేశారు. 104 వాహనం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై నామగిరి, డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి శిబిరంలో పాల్గొన్న గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలోని కొంతమంది పేద మహిళలకు ,వృద్ధులకు బెడ్ సీట్లు పౌష్టికాహారం అందజేశారు. నెట్ క్రాకర్ ఇండియా సంస్థ సౌజన్యంతో మహిళలకు ఎల్ఈడి బల్బుల తయారీలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను, గ్రామ ప్రముఖులను, మహిళా మండలి నాయకురాళ్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి పరకాల రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ రాధాంగపాణి, మహిళా మండలి అధ్యక్షురాలు గాదె ముత్యాలమ్మ, ఉపాధ్యక్షురాలు మేడపాటి అరవింద, వెలగల ధనలక్ష్మి, మంద వెంకటరత్నం, మహిళా ఉపాధ్యాయురాలు వేమూరు శారద , హెల్త్ అసిస్టెంట్ అమ్మిరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం టిడిపి పట్టణ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళలతో ముఖాముఖి జూమ్ మీటింగు సమావేశం నిర్వహించారు. 70 మంది మహిళలను సన్మానించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తూటి కుంట రాము, కుక్కల మాధవరావు, తెలుగుదేశం నాయకులుపెనుమర్తి రామకుమార్, నంబూరి రామచంద్ర రాజు, పరిమి సత్తుపండు, చిట్రోజు తాతాజీ, గుమ్మడి ప్రసాద్, మిడత పెంటయ్య, అల్లూరి రామకృష్ణ, షేక్ యాకూబ్, చేను ప్రసాద్, ఆలపాటి రాము, సిరిపల్లి గజ్జలు, దండే గాంధీ, ఎలికెవరప్రసాద్,చిలంకూరి బాబి, నాయుడు శ్రీనివాస్, తోట కృపావరం, వెంపల రాజు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ మహళా దినోత్సవం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయసేవాధికారి సంస్థ చైర్‌పర్సన్, జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి హాజరయ్యారు. బార్ ప్రెసిడెంట్ టీఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ బలుసు శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు సీఎస్ఆర్‌కె లక్ష్మణరావు, మేకా ఈశ్వరరావు, జీఎస్ఆర్ మూర్తి, అచ్యుత శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, వై సుగుణ కుమారి, యు ఏసుబాబు, ఎవీవీ భువనేశ్వరీ, ఎం క్రాంతి కుమార్, బి. లతా కుమారి, మాండ్రు వర ప్రసాద్, జువ్వాల బాపూజీ, పిల్లి పెద్దిరాజు, ఇంజమూరి కిషోర్ కుమార్, జి. మణికంఠ, టి. రాము, శ్రీగణ, పాల్గొన్నారు.

ముదినేపల్లి: మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్ కరస్పాండెంట్ బొర్రా చలమయ్య పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏడుగురు మహిళలను మెమెంటోలు శాలువాలతో సత్కరించారు. గుడివాడ ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ చింతపల్లి సుగుణావతి , గుడ్లవల్లేరు డిప్యూటీ తాహసిల్దార్ బి కనకదుర్గ , ముదినేపల్లి ఎస్ బి ఐ మేనేజర్ పి వినీత , గౌతమి రామ శరణ్య , సుధాకుమారి , నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయని కృష్ణకుమారి లను ఘనంగా సత్కరించారు. సైన్స్ ఫెయిర్ విజేతలైన విద్యార్థిని , విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

తణుకు: నేటి సమాజంలో మహిళ పురోగాభివృద్ధి పైన దేశ ప్రగతి ఆదారపడి ఉందని రాష్ట్ర వీవర్స్ మాజీ చైర్మన్, రాష్ట్ర బీసీ నాయకురాలు, సంఘ సంస్కర్త వావిలాల సరళాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మారుతి కాలేజి నందు జరిగిన మహిళా దినోత్యవ వేడుకల్లో ముఖ్య అతిధిగా సరళాదేవి పాల్గొని మాట్లాడారు. కాలేజ్ ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు నాగేశ్వరరావు, జయ, ఎస్. పద్మావతి,విద్యార్డులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాందే లక్ష్మీ సునీత ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సర్పంచ్ లక్ష్మి సునీత, ఎంపీటీసీ సభ్యులు రాయి లక్ష్మి, మనసాల నాగమణి లు పలువురు మహిళలను సన్మానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు రవిచంద్ర కుమార్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం వేడుకలను మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సోడె భద్రకేళి,పిట్టా జయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సోడె రమాదేవి పాల్గొన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బాడిస రాము, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కౌన్సిల్ సభ్యులు సోడె సత్తిబాబు, మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు సోడే చిన్నమ్మి, కంగాల రమాదేవి, సరియం విమల, వంగపండు తులసి తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కులు కావాలని పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిళా నర్సింగ్ ఆర్డర్లీ నాగమణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిప్పర పి.హెచ్.సి లో ఆరోగ్య సిబ్బంది కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం నాగమణికి శాలువా కప్పి సన్మానించారు. స్టాఫ్ నర్స్ మేరి జోన్స్, ఫార్మసిస్ట్ పి.నాగమణి,హెల్త్ విజిటర్స్ సుబ్బలక్ష్మి,లీలావతి, ఎం ఎల్ హెచ్ పి ప్రేమ జ్యోతి,మణి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు నియోజకవర్గస్థాయి టిడిపి ఆధ్వర్యంలో ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. టిడిపి మహిళా నాయకురాలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు: మహిళలకు రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని రెడ్ క్రాస్ కార్యదర్శి బి బెన్నీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరు రెడ్ క్రాస్ భవనంలో పలువురు సీనియర్ మహిళ సిబ్బందిని రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ కార్యదర్శి బి. బెన్నీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ఎస్ఆర్కె వరప్రసాదరావు, రేపూరి శివప్రసాద్, కడియాల కృష్ణారావు, బి. చిరంజీవి రావు, వై డెబోరా జి.జ్ఞానవేని, ఏ ప్రియాంక, సిహెచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

తణుకు: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతున్న ఇంకా వివక్షకు గురవుతున్నారని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వంక

వసుంధర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్ భూపతిరాజు సుబ్బరాజు మీటింగ్ హాలు నందు మహిళా సాధికారత-అవరోధాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు సావారపు దేవీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నారాయణ జూనియర్ కళాశాల టీచర్ ఎ.దుర్గా భవానీ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అప్పలస్వామి,శ్రామిక మహిళా ఫోరం నాయకులు ఎస్.ధనలక్ష్మి,పసుపులేటి దానమ్మ, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి, దశక రామలక్ష్మి, కవల కృష్ణవేణి,మేకా వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడారు. అనంతరం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వంక వసుంధర, టీచర్ ఎ.దుర్గా భవాని, మహిళా నాయకురాలు ఎస్. ధనలక్ష్మి లను ఘనంగా సత్కరించారు.

ముసునూరు: శతాబ్దాల నుండి మహిళలు అణిచి వేత,వివక్షతకోనసాగించడానికి ఏకైక కారణం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడమేనని రాష్ట్ర మానవ హక్కుల అధ్యక్షురాలు లింగాల సౌజన్య అన్నారు. బుధవారం మండలంలోని ముసునూరు ప్రేరణాలయంనందు ఆందర్జాతీయమహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్,ఎంపిపి కృష్ణ కుమారి సుబ్బారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రేరణాలయ సిస్టర్లు పాల్గొన్నారు.

కాళ్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం యూ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీమతి. అనూరాధ అధ్యక్షతన కోపల్లె హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వెంకటరమణ ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన మహిళలు పి.శిరీష విశ్వనాథరాజు, బి.రామ మహేశ్వరి, బి.జయ సింధు, మర్తమ్మ, వి.అనురాధ, ఏ.జ్యోతి, డి.ప్రసన్నభారతి, సి.ఎచ్. సుజాత, జి.స్వర్ణలత, ఎం.దివ్యశ్రీ, డి.రాజకుమారి, టి.జ్యోతి, డి.మేరీ, ఆర్.శాంత కుమారి తదితరులను డీఈఓ రమణ సత్కరించారు.

అగ్ని బాధితులకు సీపీఐ సహాయం

విశాలాంధ్ర-వేలేరుపాడు: అగ్ని ప్రమాదం వలన సర్వం కోల్పోయిన కన్నాయిగుట్ట గ్రామ బాధితులకు బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో సహాయం అందించారు. జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొండేటి బేబీలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు వేల రూపాయలు నగదును 27 కుటుంబాలకు అందజేశారు. కోలుకోలేని నష్టం వాటిల్లిందని ప్రతి కుటుంబం ధైర్యంగా ఉండి యథావిధిగా జీవన విధానం కోసం ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ఆదుకోవాలి : ఊహించని అగ్ని ప్రమాదం వలన సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం అన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ముంపు సాకుతో వారిని వదిలేయకుండా జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో ఆలోచించి సహాయం అందించాలన్నారు. స్థానిక ఆధారాలు అయిన ఆధార్ కార్డ్, రేషన్ కార్డుతో పాటు కొంతమంది విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్ కాలిపోయినందున తక్షణమే వరకు అవి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు మండల కార్యదర్శి బాడిస రాము, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య, శాఖ కార్యదర్శి కారం బొజ్జి, మహిళా సమాఖ్య నాయకులు సొడె రమాదేవి, కరటం సీతామహాలక్ష్మి, పిట్ట జయ, బాడిస అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉపాధి హామీ పథకంలో అవకతవకలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఉంగుటూరు మండలం వెల్లమెల్లి గ్రామంలో ఉపాధి కూలీల ఇంటింటికి తిరిగి ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు, వారి సమస్యలు అడిగి తీసుకోవడం జరిగింది. అనంతరం చిన్న ఆంజయ్య అధ్యక్షతన జరిగిన మండల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గత రెండు నెలల నుండి వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేతలు ప్రసాద్, అశోక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు

విశాలాంధ్ర-ఏలూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 15 మంది విద్యార్థినులు చదివించటమే లక్ష్యంగా బుధవారం స్థానిక ఎస్ వీఆర్ కె డిగ్రీ కళాశాలలో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటున్న కొంత మంది పేద మహిళా విద్యార్థులకు మదర్ థెరిస్సా వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ దినేష్ సూర్య కళాశాల ఫీజులను చెల్లించారు. రంజిత్, మదర్ థెరీసా వెల్ఫేర్ సొసైటీ అడిషనల్ డైరెక్టర్ పొలిమేర కిరణ్ పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే మహిళలకు పెద్దపీట: గీత

విశాలాంధ్ర-కాకినాడ: దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత, గౌరవం దక్కిందని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటోన్న నిర్ణయాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, పార్టీ నగరాధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ కేక్ కట్ చేసి మహిళలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మహిళా సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందనే లక్ష్యంతో సీఎం జగన్ అన్నింటా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కాకినాడసిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా మహిళలకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎంపీ, కౌడ చైర్‌పర్సన్, కాకినాడ నగరాధ్యక్షురాలితో పాటు ఇటీవల గవర్నర్ కోటాలో కూడా మహిళనే ఎంపిక చేయడం మహిళల పట్ల సీఎం జగన్ చూపిస్తోన్న గౌరవానికి, అభిమానానికి నిదర్శనమన్నారు. మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అన్ని విధాలా అండగా నిలవాలని ఎమ్మెల్యే ద్వారంపూడి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మహిళలందరికీ స్వీట్లు పంచారు. మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, సూపర్‌బజార్ డైరెక్టర్ వరిపల్లి కృష్ణవేణి, మాజీ కార్పొరేటర్‌లు నల్లబెల్లి సుజాత, గోడి సత్యవతి, తెహరాఖాతూన్, మహిళానాయకులు కృష్ణప్రియ, మెర్ల వరలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు, వేడుకల్లో పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెదపూడి: అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వర్తించే అన్ని సౌకర్యాలు, పథకాలు వెంటనే అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వైస్సార్సీపీ. నాయకులు సమకూర్చిన రూ.30 వేల నగదు, 50 కేజీల బియ్యం, ప్రభుత్వ పరంగా మరో 30కేజీల బియ్యాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేరా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి . దుర్గాప్రసాద్, బీసీ సెల్ మండల కన్వీనర్ పప్పు, సింహాచలం, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఉండి: సర్పంచ్ గా గెలుపొందిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామంలో సుమారు రూ.70 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎన్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కనకదుర్గ వెంకటాచార్యులు మాట్లాడుతూ ఇన్చార్జ్ డిసిసిబి చైర్మన్ పి విఎల్ నరసింహరాజు సహాయ సహకారాలతో బీసీ, ఎస్ సి కాలనీలో 14 గ్రావెల్ రోడ్లు నిర్మాణం, మెయిన్ విలేజ్ లో మూడు గ్రావిల్ రోడ్లు రెండు రేవులు నిర్మాణం, చెరువుగట్టుపాలెం లో మూడు గ్రావెల్ రోడ్లు నిర్మాణం చేపట్టమన్నారు. అభివృద్ధి పనులు చేయడానికి మాకు మా ఇన్చార్జి సహాయ సహకారాలు ఉన్నందున మా ప్రజాప్రతినిధులు మాకు సహకరించడం వలనే సాధ్యమైందని వారు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన వారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఆకుమర్తి రామారావు పుట్టినరోజు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో నారా లోకే సేవా సమితి అధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు ముందుంటారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు .బుధవారం ఆకుమర్తి రామారావు పుట్టినరోజు వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు, కౌన్సిలర్ లు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,పెనుమర్తి రామ కుమార్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి. బొబ్బర రాజ్ పాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి. కుక్కల మాధవరావు,మిషన్ హోప్ సేవా సంస్థ అధ్యక్షులు. సొంగా రోషన్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు కరటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి,మహిళా నాయకురాలు , టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పగడం సౌభాగ్యవతి, కోటగిరి ప్రమీల ,ఇంద్రాణి, తెలుగు మహిళా అధ్యక్షురాలు దండే పద్మ, మాజీ గ్రంథాలయ చైర్మన్ కాసగాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.